విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 24 సెప్టెంబరు 2025 8 పేజీలు

కరకట్టలు యుద్ధప్రాతిపదికన

బలోపేతం చేయాలి

కలెక్టర్ వినోద్‌కుమార్

విశాలాంధ్ర - భట్టిప్రోలు : కృష్ణానది కరకట్టలు యుద్ధ ప్రాతిపదికన అధికారులు బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల పరిధిలో బలహీనంగా ఉన్న కృష్ణానది కరకట్టలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. దోనెపూడి చప్టా మీదుగా ఇప్పటికే వరద ప్రవాహం వస్తుందని తెలుసుకున్న కలెక్టర్ అక్కడికి చేరుకుని పరిశీలించారు. దోనెపూడి చప్టా మీదుగా ఎవరిని వెళ్లనివ్వకుండా పోలీసులను నియమించారు. పటిష్టమైన భద్రత కల్పించాలని ఆదేశించారు. అనంతరం దోనెపూడి ఫెర్రీ పాయింట్, కొల్లూరు లాక్ ల వద్ద ఫెర్రీ పాయింట్, వెల్లటూరు, వెల్లటూరు ఫెర్రీ పాయింట్, పెద్దపులివర్రు వద్ద కరకట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. బలహీనమైన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలన్నారు. ఇసుక, కంకర గ్రావెల్ కలిపి కట్టను బలోపేతం చేయాలని కొల్లూరు ఈ డబ్ల్యు ఆర్ సి విజయరాజుకు సూచించారు. వెల్లటూరు ఫెర్రీ పాయింట్ వద్ద రెగ్యులేటర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కలెక్టర్లను అభ్యర్థించారు. వరద విపత్తు వస్తే సహాయక చర్యల కొరకు బోట్లు ప్రయాణించే దోనెపూడి ఫెర్రీ పాయింట్, వెల్లటూరు వద్ద ఫెర్రీ పాయింట్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట రేపల్లె ఆర్డీవో

వరద విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోవాలి

విశాలాంధ్ర - కొల్లూరు : వరద విపత్తు వస్తే లంక గ్రామాలలో ఏ ఒక్కరి ప్రాణానికి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోవాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో కొల్లూరు, భట్టిప్రోలు రేపల్లె మండలాల సర్పంచ్‌లు, అధికారులతో మంగళవారం భట్టిప్రోలు మండలం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరద విపత్తు వస్తే సమర్థంగా ఎదుర్కోవాల్సిన బాధ్యత సర్పంచ్ లు, అధికారులపై ఉందని చెప్పారు. విపత్తును ఎదుర్కోవడానికి సర్పంచ్‌లు, అధికారులు సంసిద్ధం కావాలన్నారు.

రామలక్ష్మి, భట్టిప్రోలు, కొల్లూరు, రేపల్లె మండలాల తహసీల్దార్ లు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు ఎం.శ్రీనివాసరావు, జల వనరులశాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

రెచ్చగొట్టే పోస్టులు..పెట్టొద్దు

- సోషల్ మీడియాకు హద్దులు ఉండాలి
- ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : సోషల్ మీడియా వేదికగా మనోభావాలను దెబ్బతీసేలా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. సోషల్ మీడియా వేదిక కించపరిచే విధంగా పోస్టులు చేసిన వారిని బాపట్ల జిల్లా పోలీసులు మంగళవారం అరెస్టు చేసి నోటీసులు జారీ చేశారు. వ్యక్తులను కించపరుస్తూ సోషల్ మీడియా వేదికగా పోస్టులు చేసిన ఇరువురిని అద్దంకి, వేమూరు పోలీసులు అరెస్ట్ చేసి నోటీసులు జారీ చేశారు. ఇతరులను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు బాపట్ల జిల్లా అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో గుంటూరు జిల్లా తాడికొండ మండలం కంతేరు గ్రామానికి చెందిన కల్లం హరికృష్ణ రెడ్డిని, ఫోటోలు మార్ఫింగ్ చేసి అసభ్యకర రీతిలో సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టినందుకు వేమూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో అనంతపురం జిల్లా బెళుగుప్ప మండలం నక్కపల్లి గ్రామానికి చెందిన ఉప్పిలి సంజీవరెడ్డిలను సంబంధిత పోలీసు అధికారులు అరెస్ట్ చేసి నోటీసులను జారీ చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సోషల్ మీడియాపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంచడం జరిగిందన్నారు. సోషల్ మీడియా వేదికలలో మహిళలు, ఇతరులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడిన, అసభ్యకరమైన రీతిలో పోస్టులు పెట్టిన, కులాలు, మతాల మధ్య విద్వేషాలు సృష్టించే విధంగా పోస్టులు చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని పోస్ట్ చేయాలని సూచించారు. సోషల్ మీడియాని మంచి కోసమే వినియోగించాలన్నారు.

87 పెద్దపులులు సంచారం

- నల్లమలలో వన్యప్రాణి సంరక్షణకు ప్రత్యేక చర్యలు
- ఏడు రేంజ్లుగా అటవీ ప్రాంతం ఏర్పాటు
- మార్కాపురం అటవీశాఖ డిప్యూటీ డైరెక్టరు మహమ్మద్ అబ్దుల్ రవూఫ్

విశాలాంధ్ర-మార్కాపురం : నల్లమల శ్రీశైలం, నాగార్జున సాగర్, టైగరు రిజర్వు ఫారెస్టు అటవీ ప్రాంతంలో మొత్తం 87 పెద్దపులులు సంచరిస్తున్నాయన్ని మార్కాపురం అటవీశాఖ డిప్యూటీ డైరెక్టరు మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్దదైన నల్లమల అటవీ ప్రాంతంలో పెద్దపులులతో పాటు చిరుతలు, జింకలు, ఇతర వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మొత్తం అటవీప్రాంతాన్ని 7 రేంజ్లుగా విభజించి సిబ్బందిని నియమించామని తెలిపారు. బయట వ్యక్తులు ఎవరూ అటవీ ప్రాంతాల్లోనికి వెళ్లకుండా తమ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. నల్లమల కారిడార్ పరిధి పెరగనుందని, ఇప్పటికే ప్రకాశం, గుంటూరు, కర్నూలు జిల్లాలు దాటి కడప, రాయచోటి. అన్నమయ్య జిల్లాల గుండా శేషాచలం వరకూ విస్తరించిందని ఇక్కడ ఉంటున్న పెద్దపులులు అటుకూడా వెళ్తున్నాయని అన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో మార్కాపురం, ఆత్మకూరు, శ్రీశైలం, మాచర్ల, ప్రాంతాలు ఉన్నాయని, వీటి పరిధిలో ఉన్న తుమ్మలబైలు, పచ్చర్ల, బైర్లూటి, రోళ్లపాడు వద్ద ఉన్న ఎకోటూరిజానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. సమావేశంలో ఎస్ఆర్ పిచ్చిరెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసరు నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

కలెక్టర్ రాజ బాబు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీదారులతో అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ శ్రీ.పి.రాజ బాబు స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉద్యోగులు, అధికారులు ప్రవర్తిస్తే ఊరుకోనని హెచ్చరించారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి జాయింట్ కలెక్టర్ శ్రీ.ఆర్.గోపాలకృష్ణ, డిఆర్ఓ .బి. చిన ఓబులేసుతో కలిసి మండల స్థాయి అధికారులతో రెవెన్యూ సంబంధిత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'కోరుకున్నచోటకు పోస్టింగ్ వచ్చింది కదా... ఇక పరవాలేదులే అనుకుని ప్రజలతో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే సహించబోను' అన్నారు. సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో వస్తున్న ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని దిశానిర్దేశం చేశారు. 'మీకోసం' కార్యక్రమానికి వస్తున్న అర్జీలలో ఎక్కువగా రెవెన్యూ సంబంధిత అంశాలవే ఉంటున్నాయన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున జిల్లాలోని అధికార యంత్రాంగం కూడా అదే దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్న టాప్ - 10 అంశాలకు సంబంధించిన వివరాలను ఎల్లవేళలా అధికారులు తమ టేబుల్ పై ఉంచుకొని, వాటికి సంబంధించిన పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ ఉండాలన్నారు. ప్రజలు ప్రస్తావించిన, మీడియాలో వస్తున్న సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి

- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ప్రభాకర్

4లో

వంద పడకల ఆసుపత్రికి నిధులు ఇవ్వాలి

3లో

వ్యవసాయం రైతులకు లాభసాటిగా ఉండాలి

కలెక్టర్ పి.రాజాబాబు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వ్యవసాయాన్ని రైతుకు లాభసాటిగా చేయడమే లక్ష్యంగా వ్యవసాయ సంబంధిత అధికారులు పనిచేయడంతో పాటు జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగంగా ఈ సంవత్సరం 15శాతం వృద్ధిరేటే లక్ష్యంతో వ్యవసాయం మరియు అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, వ్యవసాయ మరియు అనుబంధ శాఖలైన హార్టికల్చర్, పశుసంవర్ధక, మైక్రో ఇరిగేషన్, సహకార, ప్రకృతి వ్యవసాయం, మత్స్య శాఖల అధికారులతో సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ మరియు దాని అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధిరేటే లక్ష్యం సాధించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని అందుకనుగుణంగా లక్ష్య సాధనకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో వ్యవసాయానికి అనుకూలంగా ఉండి నిరుపయోగంగా ఉన్న భూమిని సాగులోకి తీసుకువచ్చేందుకు వ్యవసాయ దాని అనుబంధాల శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి దానికనుగుణంగా సమగ్ర ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని మూడు మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఆ మండలాల్లో రైతుల అవసరాలను గుర్తించి వ్యవసాయ, దాని అనుబంధ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను అమలు చేస్తూ మంచి ఫలితాలు సాధించేలా యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఒక లక్షా 6 వేల హెక్టార్లలో సుక్ష్మ సేద్యం విధానాన్ని అమలు చేస్తుండగా, మరో 1.01 లక్ష హెక్టార్లలో సుక్ష్మ సేద్యం విధానాన్ని అమలు చేయుటకు అవకాశం ఉందని అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించగా, రానున్న 2,3 సంవత్సరాల్లో లక్ష హెక్టార్లలో సుక్ష్మ సేద్యం విధానాన్ని అమలు చేయుటకు తీసుకోవాల్సిన చర్యలపై యాక్షన్ ప్లాన్ ను తయారుచేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖ ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ నిర్దేశించిన విధంగా వృద్ధి రేటు సాధించేలా మత్స్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని అందుకనుగుణంగా యాక్షన్ ప్లాన్ ను తయారుచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అమలు జరుగుచున్న కార్యక్రమాలపై పవర్ పాయింటు ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, పశు సంవర్ధక శాఖ జెడి రవి కుమార్, మత్స్య శాఖ జెడి శ్రీనివాస రావు, పకృతి వ్యవసాయ అధికారి సుభాషిని, మార్కెఫెడ్ అధికారి శ్రీహరి, ఏపిఎంఐపి పిడి శ్రీనివాస రావు, జిల్లా సెరికల్చర్ అధికారి సుజయ్, జిల్లా ఉద్యాన శాఖాధికారి గోపి చంద్, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

13 గంటలకు పనిపెంపు దుర్మార్గం

విశాలాంధ్ర-టంగుటూరు : పని గంటల పెంపు మొత్తం శ్రామిక శ్రమనే కాకుండా కుటుంబ వ్యవస్థను కూడా దెబ్బతీస్తుంది అని సిఐటియు జిల్లా కార్యదర్శి గెంటనపల్లి శ్రీనివాసులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శాసన సభ సమావేశాల్లో పని గంటలు ఎనిమిది గంటల నుంచి 13 గంటలకు పెంచుతూ జీవో జారీ చేసింది ఈ జీవోను వెనక్కి తీసుకోవాలని టంగుటూరు బొమ్మల సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. పని గంటలు పెంచుతూ ప్రభుత్వం తెచ్చిన జీవో ని వెంటనే వెనక్కి తీసుకోవాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పని గంటల పెంపు అనేది గత పది సంవత్సరాల నుంచి చర్చి జరుగుతోంది మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి పని గంటలు పెంచాలని ఆలోచిస్తా ఉంది. 14 గంటల పెంచాలని కేంద్ర ప్రభుత్వం సర్కులర్ జారీ చేసింది కింది రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని రాష్ట్రాల అమలు చేస్తావని కొన్ని రాష్ట్రాల అమలు చేయట్లేదు దీంట్లో కేరళ రాష్ట్రం ఆదర్శంగా ఆ పని గంటల్ని పెంచమని చెప్తా ఉంది. పని గంటల పెంపు అనేది శారీరక శ్రమ కాకుండా మొత్తం సామాజిక వ్యవస్థ మీద కుటుంబ వ్యవస్థ మీద దాడి చేస్తుంది. ఇంతటి ప్రమాదకరమైన ఈ పని గంటల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు కోరుతుంది. అలాగే ఇతర దేశాల్లో పని గంటలు పెంచడం కాకుండా ఎనిమిది గంటల పనిని కుదించడం జరుగుతా ఉంది కొన్ని దేశాల్లో ఐదు గంటలు కొన్ని దేశాల మూడు గంటలు అట్లా ఆ విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే దాన్ని ఉపసర్మించుకోవాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చెప్పి హెచ్చరిక చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి రాము, వి. మోజెస్, సిఐటియు మండల నాయకులుజి. కాశీవిశ్వనాథ్, డి. తిరుమలరావు, పి. రాజశేఖర్, పి. అరుణ్ కుమార్, జి. సాల్మన్, ఎమ్. యానాది, కె. రామారావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి వేడుకల్లో డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

విశాలాంధ్ర-సిఎస్ పురం : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన దైవ పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రంగా పేరు పొందిన భైరవకోనను కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ మంగళవారం కుటుంబ సమేతంగా భైరవకోన శ్రీ భైరవేశ్వర స్వామి దేవస్థానం నందు జరుగుతున్న దేవి శరన్నవరాత్రుల వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గోత్రనామాలతో ప్రత్యేక అభిషేక పూజలు, కుంకుమార్చన పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం దేవస్థానం తరపున శేష వస్త్రాలతో సన్మానించి, అమ్మవారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు.ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముప్పాళ్ళ శ్యాంసుందర్ రాజు, కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అభిషేకం, కుంకుమార్చన, చండీ హోమం వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ వెంట సిఎస్‌పురం ఎస్సై వెంకటేశ్వర నాయక్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

చైన్ స్నాచర్స్‌తో అప్రమత్తం

విశాలాంధ్ర - సింగరాయకొండ : ఒంటరి మహిళలను టార్గెట్ చేసి వారి మెడలో చైన్స్ దొంగిలించే స్నాచర్స్ పై సింగరాయకొండ మండల పరిధిలోని మూలగుంటపాడు గ్రామ పొలాల్లో వాకింగ్ చేస్తున్న మహిళలకు యాస్సై మహేంద్ర అవగాహన కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ వాకింగ్ చేసే టప్పుడు ఒంటరిగా వెళ్ళవద్దని గ్రూపుగా కలిసి వెళ్లాలని చూసించారు. అదేవిధంగా బయటకు వచ్చే టప్పుడు బంగారు ఆభరణాలు ధరించ వద్దని, నేరాలు చేసే దొంగలు రెక్కి నిర్వహించి పక్కా ప్రణాళికతో దొంగిలిస్తారని తెలిపారు. మండలంలోని ప్రజలు ఎవరైనా ఇంటికి తాళాలు వేసి దూర ప్రయాణాలకు వెళితే తప్పక సింగరాయకొండ పోలీస్ వారికి తెలపినట్లయితే దొంగతనాలు నివారించగలమని వివరించారు.

108లో ప్రసవం... తల్లి బిడ్డ క్షేమం

విశాలాంధ్ర-దొనకొండ: మార్గ మధ్యంలో 108లోనే తల్లి పండంటి బాబుకు జన్మనిచ్చిన సంఘటన సోమారం రాత్రి జరిగింది. సిబ్బంది తెలిపిన వివరాలు...మండలంలోని పోలేపల్లి గ్రామంలో ప్రసవ వేదనతో ఉన్న మురికిపూడి నాగలక్ష్మీని త్రిపురాంతకంకు చెందిన 108 వాహనంలో మార్కాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మార్గ మధ్యంలో బోడపాడు సమీపంలో నాగలక్ష్మీకి నొప్పులు అధికమవటంతో ఈఎంటీ వై.మార్క్ సమయ స్ఫూర్తితో ఆమెకు సుఖ ప్రసవం చేశారు. బిడ్డ, తల్లీ ఇద్దరూ క్షేమంగా ఉండటంతో నాగలక్ష్మీ కుటుంబ సభ్యులు సిబ్బంది ఈఎంటీ మార్క్, పైలెట్ దూపాటి శ్రీనులకు కృతజ్ఞతలు తెలిపారు.

వేద గాయత్రీ అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో కొలువైన ఈశ్వరీదేవి అమ్మవారు దసరా నవరాత్రుల సందర్భంగా మంగళవారం వేద గాయత్రీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆశ్రమ అర్చకులు మణిశర్మ గణపతి పూజ, శ్రీ చక్ర అర్చన, అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి చేసి పొంగళి, పులిహోరా, దద్దోజనం మహా నైవేద్యంగా సమర్పించారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దొనకొండకు చెందిన మాదిశెట్టి వెంకటేశ్వర్లు, దుర్గాభవాని దంపతులు అల్పాహారం అందజేశారు. బుధవారం శ్రీలలితాదేవిగా అమ్మవారు దర్శనం ఇవ్వనున్నట్లు ధర్మకర్త భైరవానంద స్వామి తెలిపారు.

పేదరిక నిర్మూలనే 'పి-4' లక్ష్యం

విశాలాంధ్ర -వెలిగండ్ల: ప్రభుత్వ ఆదేశాల మేరకు పి4 పై సచివాలయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శిక్షణలో భాగంగా మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే పి4 ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. పి4 ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మార్గదర్శిలు పేద కుటుంబాలను వ్యక్తిగతంగా దత్తత తీసుకొని పేదరికం నుండి వారు శాశ్వతంగా బయటపడే విధంగా చైతన్య పరచడం అవసరమైన విద్య ఇతరత్రా సహకారాన్ని అందించడం చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందిది కీలకపాత్ర అని తెలిపారు పి4 కోసం రూపొందించిన ప్రత్యేక యాప్ గురించి అవగాహన కల్పించారు. సచివాలయ సిబ్బంది బంగారు కుటుంబాలకు మార్గదర్శకులకు మధ్య వారధి వంటి వారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా శరన్నవరాత్రుల వేడుకలు

విశాలాంధ్ర-కొమరోలు : మండల కేంద్రమైన కొమరోలు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో రెండవ రోజు మంగళవారం శరన్నవరాత్రుల వేడుకలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. భక్తులకు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు.

కలెక్టర్‌ను కలిసిన రియాజ్, రవిశంకర్

విశాలాంధ్ర -ఒంగోలు : ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాజా బాబుని మంగళవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, రవి శంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ మరియు ఒంగోలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిట్టెం ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

జిల్లా ఎస్పీని కలిసిన జర్నలిస్టులు

విశాలాంధ్ర- ఒంగోలు : ప్రకాశం జిల్లా ఎస్పి వి.హర్షవర్ధన్ రాజును జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం స్థానిక ఎస్పి ఛాంబర్లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) జిల్లా కమిటీ నాయకులు ఎస్పీని ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఏవైనా సంఘటనలు జరిగినప్పుడు పోలీసులు ఘటనా స్థలంలో లేకపోతే బాధితులకు న్యాయం జరగదన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రెస్ స్టిక్కర్ వేసుకొని తిరుగుతున్న ఇతరులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రకాశం జిల్లాలో ప్రెస్, పోలీస్ మధ్య స్నేహ పూర్వక వాతావరణం ఉంటుందని, పోలీసులకు మీడియా ప్రతినిధులు సహకరిస్తారని తెలియజేశారు. స్పందించిన ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఏదైనా పెద్ద సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులు స్పందిస్తారని, బాధితులకు న్యాయం చేసే వరకు కృషి చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడదామన్నారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. తిరుపతిలో ఎస్పిగా పనిచేసిన సమయంలో జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు ఇచ్చామని, జిల్లాలో అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులందరికి త్వరలో గుర్తింపు కార్డులు అందజేస్తామన్నారు. ప్రెస్ స్టిక్కర్లు వేసుకొని తిరుగుతున్న ఇతరుల వాహనాలను కట్టడి చేస్తామని హామీ ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లాలోని జర్నలిస్టులు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఎస్పి కోరారు.

కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ మాజీ అధ్యక్షులు, సూర్య దినపత్రిక బ్రాంచ్ మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు వి.భక్తవత్సలం, కోశాధికారి వి.కోటయ్య, మీడియా ప్రచార కార్యదర్శి ఎల్.రాజు, పి9 మేనేజింగ్ డైరెక్టర్ పి.కిరణ్, టివి9 స్టాఫ్ రిపోర్టర్ ఫైరోజ్ బేగ్, 10 టివి స్టాఫ్, రిపోర్టర్ శంకర్, ఐ న్యూస్ స్టాఫర్ సుధాకర్, ఆంధ్రప్రభ బ్రాంచ్ మేనేజర్ కారసాల అశోక్ బాబు, బ్యూరో ఇన్చార్జి పి. విజయ భాస్కర్ రెడ్డి, స్టాఫర్ ఆర్వి రాజశేఖర్, ఫొటోగ్రాఫర్ ఏ.రాజశేఖర్, టివి 99 స్టాఫర్-బొద్దు శ్రీనివాసరావు, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వి నాగేశ్వరరావు, జర్నలిస్టులు పి.శ్రీనివాస్, ఎం.ప్రసాద్ బాబు, బి.వెంకట్రావు, రాజశేఖర్, బాషా పాల్గొన్నారు.

రసాయనక ఎరువులు తక్కువగా వాడాలి

విశాలాంధ్ర-కురిచేడు : రైతులు అవసరానికి మించి రసాయనక ఎరువులు ఎక్కువగా వాడడం వలన రైతుకు ఖర్చు పెరగడంతో పాటు పురుగులు తెగుళ్లు ఎక్కువగా వచ్చి దిగుబడి తగ్గడంతో పాటు నేలలు నిస్సారమైపోతున్నాయని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ మంగళవారం తెలిపారు. మండలంలోని కురిచేడులో గల రైతు సేవ కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. పంట నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయినప్పుడు నష్టపరిహారం రావాలన్నా, పంటల బీమా రావాలన్నా, మద్దతు ధరకు అమ్ముకోవాలన్నా కూడా తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రవికాంత్, గ్రామ ఉద్యానవన సహాయకురాలు మేరీ మరియు గ్రామంలోని రైతులు పాల్గొనడం జరిగింది.

డ్వాక్రా సంఘాలకు రూ.6 కోట్ల రుణాలు

విశాలాంధ్ర-అర్ధవీడు : డ్వాక్రా సంఘ సభ్యులకు భారీగా రుణాలు మంజూరులో అర్ధవీడు ఏపీజీ బ్యాంకు ముందంజ వేసిందని మార్కాపురం రీజినల్ ఆఫీస్ సీనియర్ మేనేజర్ ప్రసాదరావు అన్నారు. సెప్టెంబర్ ఆఖరు నాటికి 6 కోట్లు రుణాలు లక్ష్యంగా ఎంచుకున్నట్లు ఆయన తెలిపారు. సభ్యుల అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం కోసం రుణాలు కీలకమని ప్రసాదరావు పేర్కొన్నారు. అదేవిధంగా స్పెషలైజ్డ్ ఓటిఎస్ స్కీం, మొండి బాకీలు విషయంలో విరివిగా చేస్తున్నట్లు తెలియజేశారు. బ్యాంకు మేనేజర్ ఎన్ గురువారెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక బృందాల సభ్యులు రుణాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్న వ్యాపారాలు, పశుపోషణ అభివృద్ధికి రుణాలు ఉపయోగ పడతాయని చెప్పారు. రుణాల తిరిగి చెల్లింపులో సభ్యులు క్రమశిక్షణ పాటించాలని కోరారు. ఈ సమావేశంలో బ్యాంకు మేనేజర్ గురువారెడ్డి, ఎపిఎం రమేష్, సిసిలు శారద, గురువయ్య, రంగయ్య, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

వంద పడకల ఆసుపత్రికి నిధులు ఇవ్వాలి

ఏపీ అసెంబ్లీలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర - గిద్దలూరు : గిద్దలూరు లోని వంద పడకల ఆసుపత్రికి నిధులు కేటాయించాలని గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో కోరారు. మంగళవారం జీరో అవర్లో ఆయన మాట్లాడుతూ గిద్దలూరు గిద్దలూరు ఎర్రగొండపాలెం మార్కాపురం నియోజకవర్గంలో తండాలు ఎక్కువగా ఉన్నాయని వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రాథమిక వైద్యశాల డాక్టర్ నేతృత్వంలో ప్రసూతి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. చిన్నపిల్లల మరణాలు తగ్గించేందుకు నర్సుల ఆధ్వర్యంలో 24 గంటలు వైద్యం అందెందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్దానం తర్వాత ఎక్కువగా కిడ్నీ పేషెంట్లు ఉన్న గిద్దలూరు కనిగిరి ప్రాంతాలలో ఉన్నాయని డయాలసిస్ నియోజకవర్గ కేంద్రాల్లో మరింత మెరుగుపరచాలని కోరారు. ఈ ప్రాంతాల్లో ఫ్లోరైడ్ నీటి వలన అధిక ప్రజలు కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. కిడ్నీ పేషంట్లకు నియోజకవర్గ కేంద్రాల్లో డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయటం ద్వారా వారికీ కొంతవరకు ఉపశమనం లభిస్తుందన్నారు. అదే విధంగా గిద్దలూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల గత తెలుగుదేశం హయాంలో 100 పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేస్తే, వైసీపీ పాలకులు 40 పడకల ఆసుపత్రిగానే కొనసాగించారని, ప్రస్తుతం గిద్దలూరు పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని, పై అంశాలన్నిటిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రిని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కోరారు.

సబ్సిడీపై విత్తనాలు పంపిణీకి సిద్ధం

వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : రాయితీపై మినిమం విత్తనాలు పంపిణీ సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కె ప్రకాష్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని సిద్దవరం గరిమెన పెంట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. టీబీజీ 104 పి యు 31 వీబీఎన్ ఎనిమిది రకం విత్తనాలు నాకు తెగుళ్లసుతట్టుకునే విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, కావలసిన రైతులు దగ్గరలోని రైతు సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని కోరారు. కేజీ విత్తనాలు 97 రూపాయలు రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. 20 20 ,0 13 ఎరువుల బస్తా 1360 ధరను ప్రభుత్వము నిర్ణయించడం జరిగిందని, ఎరువులు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చిట్టిబాబు తనుజ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయాలి

విశాలాంధ్ర-పిసిపల్లి : ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి రంగాకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని బుడ్డారెడ్డిపల్లి పెద్దవరిమడుగు గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన అన్ని పంటలకు ఈ పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని అసైన్మెంట్ భూములకు కూడా ఈ పంట నమోదు కార్యక్రమం చేస్తున్నామని రైతులకు తెలియజేశారు. రైతులు సాగుచేసిన పంటలకు ఈ క్రాఫ్ నమోదు చేసుకున్నట్లయితే దానికి అనుసంధానంగా అన్ని రకాల పథకాలు పొందినందుకు అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు. మండలంలో రైతు సేవా కేంద్రాలలో 18 టన్నుల యూరియా ఇందువార్డులో ఉందని రైతులకు తెలియజేశారు. రైతులు ఈ రబీ సీజన్లో నల్ల బల్లి పొగాకు సాగు చేయవద్దని వివరించారు.

'క్విస్'లో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్

విశాలాంధ్ర -ఒంగోలు : స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలోని సీఎస్ సీడీఈ ఆధ్వర్యంలో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాక్ థాన్ నిర్వహించారు. సోమవారం, మంగళవారం రెండు రోజులపాటు ఈ హ్యాకథాన్ జరిగింది. 167 టీమ్‌లు ఈ హ్యాక్ థాన్‌లో పాల్గొని తమ ప్రాజెక్ట్‌లను ప్రదర్శించాయి. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ వెబ్ సైట్ లో ఇచ్చిన వివిధ సమస్యలపై రిసెర్చ్ చేసి, వాటికి పరిష్కారం తెలుపుతూ వివిధ ప్రాజెక్ట్‌లను రూపొందించారు క్విస్ కళాశాల విద్యార్థులు. విద్యార్థుల్లోని ప్రతిభను, వ్యవస్థాపక ఆలోచనలను ప్రదర్శించేందుకు ఇలాంటి హ్యాక్ థాన్ లు శక్తివంతమైన వేదికను అందిస్తాయని, సృజనాత్మకతతో కొత్త కొత్త ఆవిష్కరణలు చేయాలనే ఆలోచనలను పెంపొందింపచేస్తాయని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లాంటి వేదికలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, జాతీయ స్థాయిలో రాణించాలని ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి విద్యార్థులకు సూచించారు. ఇంటర్నల్ హ్యాక్ థాన్ లో గెలుపొందిన 50 టీమ్ లను నేషనల్ లెవెల్ ఈవెంట్ లో పోటీ పడతాయని, అక్కడ కూడా క్విస్ విద్యార్థులు తమ ప్రతిభను చూపిస్తారనే నమ్మకం ఉందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో డీఏఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, సీఎస్ సీడీఈ డీన్ డాక్టర్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ ధరణి పర్యవేక్షించగా.. వివిధ విభాగాల హెచ్ ఓడీలు జ్యూరి మెంబర్లుగా వ్యవహరించారు.

వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడమే లక్ష్యం

ఏపీజీబీ రీజినల్ మేనేజర్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-మార్కాపురం : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నేడు రాష్ట్రమంతా విస్తరించి అన్ని రకాల బ్యాంకింగ్ సదుపాయాలను కస్టమర్లకు అందిస్తోందని ఆ బ్యాంకు రీజినల్ మేనేజర్ ఈ. వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు దసరా, దీపావళి పండుగల సందర్భంగా వినియోగదారులకు కానుకగా అతి తక్కువ వడ్డీకే ఎటువంటి ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా గృహ మరియు వాహన రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం సెప్టెంబర్ 22వ నుండి అక్టోబర్ 31 వ తేది వరకు ఉంటుందని, కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఇస్తున్న ఏకైక ప్రభుత్వ రంగ బ్యాంకు మన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అని, మహిళలకు,సీనియర్ సిటిజనులకు అదనపు వడ్డీ సదుపాయం ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని కస్టమర్లందరూ వినియోగించుకొని బ్యాంకు ప్రగతిలో భాగస్వామ్యం కావాలని కోరారు. వీటితోపాటు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు లో పంట రుణాలు ఎం.ఎస్.ఎం. ఈ రుణాలు మార్ట్ గేజ్ మరియు బంగారు రుణ సదుపాయాల సౌకర్యం వుందని అన్నారు.

దర్శి ఎంపీడీవోగా కల్పన

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి.కల్పన నూతనంగా బాధ్యతలు చేపట్టారు. నాగులపుల పాడు మండలంలో డిప్యూటీ ఎంపీడీవో గా పని చేస్తూ ఇక్కడ బదిలీపై పదోన్నతి పొంది వచ్చినట్లు ఆమె తెలిపారు. మనలోని అన్ని గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని అన్నారు. అనంతరం కార్యాల సిబ్బంది మర్యాదపూర్వకంగా ఎంపీడీవోని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బయో డిగ్రేడేషన్ ప్లాంట్ చీమకుర్తికి రాక

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తిలో చెత్త వ్యర్థం (డంపింగ్) గంగవరం రోడ్డులో ఎక్కువగా పేరుకు పోవడంతో మంగళవారం మున్సిపాలిటీ తరపున బయోడేటా మిషను రావడం జరిగింది. దీంతో నగరవాసులు వేస్ట్ అంతా కూడా గులికల రూపంలో తయారవడంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. మున్సిపల్ చైర్మన్ గోపరపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్రరావు, మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్,టిడిపి నాయకులు కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ళ గంగాధర్ పాల్గొన్నారు.

నిబంధనలు... మేము పాటించమంతే..!

ఇష్టారాజ్యంగా ప్రైవేటు పాఠశాలల తీరు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలో ప్రైవేటు పాఠశాలల తీరు ఇష్టారాజ్యంగా తయారైంది. అన్ని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పాఠశాలలు నిర్వహించాలి. అయితే ఇలాంటి నిబంధనలు తమకు పట్టవన్నట్లు సదరు యాజమన్యాలు వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికే నిత్యం ఉదయం, సాయంత్రం వేళలో అరగంట చొప్పున అధికంగా పాఠశాలలను కొనసాగిస్తున్న యాజమాన్యాలు దసరా సెలవలను కూడా వదలడం లేదు. ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నాయి. ముఖ్యంగా 7,8,9,10 తరగతులు విద్యార్థులకు ఈ అదనపు తరగతులను నిర్వహిస్తున్నారు. నైపుణ్యమైన సిబ్బందితో ఆహ్లాదకరంగా కొనసాగాల్సిన విద్యాబోధన ఇలా బట్టీ విధానంలో కొనసాగించడం గమనార్హం. మండలంలోని పలు ప్రైవేటు పాఠశాలలు ఉల్లంఘిస్తున్నాయి. ఇక ఉప్పుగుండూరు గ్రామంలోని రెండు ప్రైవేటు పాఠశాలలైతే ఏకంగా పోటీ పడి తరగతులు నిర్వహించడం గమనార్హం. విద్యాశాఖ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

గ్రామాల్లో బీసీ సంక్షేమ సంఘం జెండాలు ఎగరాలి

సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : గ్రామా గ్రామాన బీసీ సంక్షేమ సంఘం జెండాలు ఎగరాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకర్రావు పిలుపునిచ్చారు. మంగళ వారం నియోజకవర్గంలోని కొనకనమిట్ల మండలంలో బీసీ సంక్షేమ సంగం నియోజకవర్గ అధ్యక్షులు రాకేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 139 బీసీ కులాల ప్రజల అవసరాలు ఆకాంక్షలను సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ హక్కుల సాధనకు రాజ్యాంగబద్ధ రక్షణ కోసం పోరాడుతామన్నారు. జాతీయ స్థాయిలో కులగనన చేయాలన్నారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు పొగాకు సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటల సాగు చేసుకోవాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కె బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని పసుపుగల్లు, బసవాపురం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ బుకింగ్, పంట నమోదు చేసుకోవాలన్నారు. మండలంలో ఎరువుల కొరత లేదని కావలసిన రైతులు రైతు సేవ కేంద్రం లేదా సొసైటీల ద్వారా ఎరువులు తీసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి ఏ.తిరుమలరావు మాట్లాడుతూ రైతులు పొగాకు సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు ముగ్గు చూపాలన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు సువర్చల, విజయనిర్మల, రైతులు పాల్గొన్నారు.

పిల్లలను స్నేహితులతో బయటకు పంపించొద్దు

కొమరోలు ఎస్సై నాగరాజు

విశాలాంధ్ర-కొమరోలు : మండల సమీపంలో ఉన్న గ్రామాల్లో అటవీ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, చెరువులు, కుంటలకు వర్షపు నీరు భారీగా చేరుతుందని తద్వారా వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, దసరా సెలవులు ప్రారంభమైనందున తమ పిల్లలు వ్యక్తిగతంగా మరియు స్నేహితులతో కలసి ఈతలకు వెళ్లాలని ప్రయత్నాలు చేస్తారని, కాబట్టి పిల్లల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి తమ పిల్లలను బయటకు (వాగుల్లో చెరువుల్లో ఈతలు కొట్టేందుకు) వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొమరోలు ఎస్సై జె.నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

దసరా సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్త

- ఎస్సై మహేష్

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి దసరా సెలవులు ప్రారంభమైనందున తల్లిదండ్రులు తమ పిల్లలు వ్యక్తిగతంగా లేదా స్నేహితులలో కలిసి ఈతలకు వెళ్లాలని ప్రయత్నాలు చేస్తారని,కావున పిల్లల పట్ల అప్రమతస్తంగా ఉండాలని పెద్ద దోర్నాల ఎస్సై వి. మహేష్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మరియు నల్లమల అటవీ ప్రాంతంలో ఇటీవల భారీ వర్షాలు కురుస్తున్ననేపథ్యంలో చెరువులకు కుంటలకు వర్షపునీరు భారీగా చేరిందని తద్వారా వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, పిల్లలు ఈ సమయాల్లో వాగులు చెరువులలో ఈత కొట్టేందుకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన మండల ప్రజలకు, మరియు పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు.

పేదల సమస్యలపై సీపీఐ నిరంతర పోరాటం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడి వారికి అండ దండగ ఉండేది సిపిఐ అని మండల సిపిఐ కార్యదర్శి కే కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన సిపిఐ కార్యాలయ వద్ద జెండాను ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడారు. పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్లో ఈ నెల 21న ప్రారంభమై 25వ తేదీ వరకు జరిగే సిపిఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పివి కొండయ్య, సిపిఐ నాయకులు సిహెచ్ పెద్ద సిద్దయ్య, ఎం శ్రీనివాసులు, రామకృష్ణ రెడ్డి, గురవయ్య కొండయ్య పాల్గొన్నారు.

ఎంపీడీవోగా సత్య ప్రసాదు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక నూతన ఎంపీడీవోగా పి.సత్య ప్రసాదు మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇటీవల జరిగిన పదోన్నతిలో భాగంగా పల్నాడు జిల్లా లోని దుర్గి మండల డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న పి సత్య ప్రసాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పదోన్నతి పొంది మంగళవారం కురిచేడు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

'పి-4' సర్వేను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎంపీడీవో, తహసీల్దార్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పి 4 సర్వేను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎంపీడీవో డి ఈశ్వరమ్మ తహసీల్దార్ ఏ.సురేష్‌ను పేర్కొన్నారు.. మంగళవారం మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు గ్రామ సర్వేలకు సచివాలయ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. మాస్టర్ ట్రైనర్లు పి.తిరుపతి బి వెంకటేశ్వర్లు

పీ4 సర్వేపై శిక్షణ ఇచ్చారు. ఈఓఆర్డి శ్రీదేవి పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేరి అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఆరోగ్య కార్యకర్తలు వీఆర్వోలు గ్రామ సర్వేయర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా నిల్వలు, పంపిణీపై సమాచారం వెల్లడి

విశాలాంధ్ర-టంగుటూరు : మండలం నందు యూరియా ఎరువు పంపిణీ గురించి మరియు నిల్వల గురించి మండల వ్యవసాయ అధికారి డి. యుగంధర రెడ్డి పలు విషయాలు తెలియజేశారు. ప్రకాశం జిల్లాలోని టంగుటూరు మండలం నందు ఖరీఫ్ సీజను ప్రారంభం నుండి ఇప్పటివరకు యూరియా ఎరువు 54.60 మెట్రిక్ టన్నులు, డి.ఎ.పి ఎరువు 29 మెట్రిక్ టన్నులు అలాగే కాంప్లెక్స్ ఎరువులు 27 మెట్రిక్ టన్నులు. వెరసి 110.6 మెట్రిక్ టన్నులు రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచి అవసరమైన రైతులకు అర్హత మేరకు సరఫరా చేయడం జరిగినది. అంతేగాక తేదీ 23.09.2025 నాటికి ప్రైవేట్ డీలర్ల వద్ద 15.615 మెట్రిక్ టన్నులు, కొణిజేడు ప్రాదమిక సహకార సంఘం నందు 2.115 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల వద్ద 17.5.5 మెట్రిక్ టన్నులు వెరసి 36.945 మెట్రిక్ టన్నులు యూరియా నిల్వలు రైతుల కొరకు అందుబాటులో ఉన్నవని టంగుటూరు మండల వ్యవసాయ అధికారి డి.యుగందర రెడ్డి తెలిపారు. జీవన ఎరువులు ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో రైతుల అవగాహన కోసం నానో యురియాని కూడా డీలర్ల వద్ద మరియు రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా రైతులకు అందజేస్తున్నట్లు తెలియజేశారు.

నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి

- ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి
- ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి
- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ప్రభాకర్

విశాలాంధ్ర- ఒంగోలు : రాష్ట్రవ్యాప్తంగా యువగళం పాదయాత్రలో నిరుద్యోగ భృతి ఇస్తానని, ఏటా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తానని ఎన్నో ఆశలతో ఓట్లు వేసిన నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కొన్ని సమస్యలపై డిఆర్ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల హామీలు ఎప్పటికి నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల్లో వేల సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ భర్తీ ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మేం అధికారంలోకి రాగానే వందరోజుల్లో జీవో నెంబర్ 107 108 రద్దు చేస్తామని చెప్పిన లోకేష్ ఇప్పుడు ఎందుకు ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం తమ మాటల గారడీతో యువకులను, నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. అమరావతి రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించి, పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగులకు 70 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రొఫెసర్, లెక్చరర్ టీచింగ్ నాన్ టీచింగ్ లైబ్రరీ పోస్టులను భర్తీ చేయాలని, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను అన్ని విభాగలలో భర్తీ చేయాలని కోరారు. వాలంటీర్లు కొనసాగించి వారి విద్యార్హత ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి అవకాశం కల్పించాలని, పేద నిరుద్యోగ యువతకు ఉచిత స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఉచిత మెటీరియల్స్ అందించాలని, వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు లెనిన్, ఊటీ కొండ గోపి, ఎర్రమల గోపి, మాథ్యూస్, లోకేష్ పాల్గొన్నారు.

నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-సంతమాగులూరు : రాష్ట్ర పౌర సరఫరాల శాఖ విడుదల చేసిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులు సంత మాగులూరు మండలానికి చేరాయి. తహసీల్దార్ కె.రవి బాబు ఆదేశాలు మేరకు అన్ని గ్రామ పంచాయతీల్లోని చౌక దుకాణాల డీలర్లు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేపట్టారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సంతమాగులూరు మండలంలో మొత్తం 43 రేషన్ షాపులు ఉండగా, 18600 లకు పైగా కార్డుదా రులు ఉన్నట్లు పేర్కొన్నారు. వారందరికీ నూతన స్మార్ట్ కార్డులు అందజేసేందుకు డీలర్లు, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే ఏల్చూరు, కొమ్మాల పాడు, అడవిపాలెం, తంగేడుమల్లి, గురిజేపల్లి, పుట్టా వారిపాలెం, వెల్లలచెరువు, కామేపల్లి తదితర ప్రాంతాల్లో పంపిణీ ప్రారంభమైందని చెప్పారు.

అడవిపాలెంలో జల్ మిషన్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-సంతమాగులూరు : ఇంటింటికి తాగునీరు అందించే దిశగా అడవిపాలెంలో రూ.25లక్షలతో జల్‌మిషన్ పనులను మంగళవారం ప్రారంభించారు. ముందుగా డీసీ ప్రెసిడెంట్ కామాను శ్రీనివాస రావు ప్రత్యేక పూజలు చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో జల్ జీవన్ మిషన్ పథకం కింద నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. అలాగే త్వరితగతిన పనులు పూర్తి చేసి, గ్రామ ప్రజలకు తాగునీటిని అందుబాటులోకి తీసుకు వస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్.డబ్ల్యు.ఎస్.శాఖ ఏఈ ఎస్కే. ఖాశిం, వెల్లలచెరువు సొసైటీ ప్రెసిడెంట్ బెల్లంకొండ ఏడుకొండలు, మాజీ ప్రెసిడెంట్, అడ్డగడ శ్రీనివాసరావు, కూటమి నేతలు దిండు రాఘవ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

విశాలాంధ్ర-రేపల్లె : రేపల్లె నియోజవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 44,84,002 రూపాయల చెక్కులను 90 మంది లబ్ధిదారులకు టీడీపీ నేత అనగాని శివప్రసాద్ అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద వర్గాలకు ఎంతో అండగా ఉంటుందని దీనిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ జి. మురహర రావు, పంతాని మురళీధర్ రావు, మేక రామకృష్ణ, ధర్మ తేజ, సుబ్రహ్మణ్యం, చెన్ను నాగమల్లేశ్వరరావు, మల్లికార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

సాగర్ వృధా జలాలకు అడ్డుకట్ట

విశాలాంధ్ర - సంతమాగులూరు : కామేపల్లిలో ఫీల్డ్ రోడ్డు సమీపంలో ఉన్న సాగర్ కాలువ కోతకు గురైంది. ఈ విషయాన్ని పలువురు రైతులు డీసీ ప్రెసిడెంట్ కామాను శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన సంబంధిత శాఖ అధికారులతో కలిసి మంగళవారం మరమ్మతులు చేపట్టారు. కోతకు గురైన ప్రాంతంలో ఇసుకతో నింపిన బస్తాలను వేసి, వృధాగా పోతున్న నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేశారు. రైతులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-జె.పంగులూరు : మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం తూర్పు కొప్పెరపాడు, తూర్పు తక్కెళ్ళ పాడు గ్రామాల్లో వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి అధ్యక్షతన అవగాహన నిర్వహించారు. ఖరీఫ్ 2025-26 కాలంలో పంటలు సాగు చేసిన ప్రతి రైతు మరియు కౌలు రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని దీని వలన ప్రకృతి వైపరీత్యాలు వలన పంట నష్టం జరిగితే పరిహారం పొందుటకు, పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకొనుటకు, సున్నా వడ్డీ రాయితీ పొందుటకు సకాలంలో పంటలకు ఎరువులకు ఉపయోగపడుతాయని తెలిపారు. సమగ్ర ఎరువులు యాజమాన్యం పద్ధతుల్లో భాగంగా రసాయన ఎరువులతో పాటి పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువులు జీవన ఎరువులు వాడుట వలన 20 నుండి 25 శాతం రసాయన ఎరువులు ఆదా అగునని తెలిపారు. 2025- 26 సంవత్సరానికి బర్లీ పొగాకు పంట సాగు నిషేధించడమైనదని దీనికి ప్రత్యామ్నాయంగా అపరాలు, మొక్కజొన్న ,జొన్న పంటలు సాగు చేయవల సిందిగా రైతులకు సూచించారు. కొప్పెరపాడు సొసైటీ అధ్యక్షులు గొల్లపూడి అంజయ్య, సర్పంచ్ వై.శ్రీనివాస రావు, వ్యవసాయ సహాయకులు పాలపర్తి ఫిలిప్, రైతులు పాల్గొన్నారు.

30 లోగా పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-రేపల్లె : మండలంలోని బేతపూడి గ్రామంలో వ్యవసాయ అనుబంధ శాఖల వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామంలో ఉన్నటు వంటి ఈ పంట నమోదు వివరాలను 20 యొక్క లభ్యత మొదలగు వాటి గురించి చర్చించడం జరిగింది. ముఖ్యంగా 2025 సంవత్సరానికి సంబంధించి పంట నమోదు కార్యక్రమం సెప్టెంబర్ 30వ తారీకుకి ముగుస్తుందని కావున రైతులందరూ పట్టణము కార్యక్రమాన్ని నమోదు కావాలని అలాగే కౌలు రైతులు వారి యొక్క వివరాలతో సంబంధిత వ్యవసాయ శాఖ విఏఏలను రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలం సందర్శనలో భాగంగా వరి పొలాన్ని సందర్శించి ఆకు ముడుత నివారణకు చర్యల్లో చేపట్టాలని, అధిక మోతాదులో పురుగుమందులు వాడరాదని, వేప సంబంధిత ఎరువులతో పురుగుమందులతో కలిపి వాడుకోవా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏ శివకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

సముద్ర నాచు పెంపకంపై శిక్షణ

విశాలాంధ్ర - చినగంజాం : బాపట్ల జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ఫిషర్ మెన్ సొసైటీ ఫెడరేషన్ లిమిటెడ్ వారి సహకారంతో చిన్నగంజా మండలం పెదగంజాం పల్లె పాలెం గ్రామంలో 60 మంది మత్స్యకారులకు సముద్ర నాచు పెంపకంపై శిక్షణ డిమానిస్ట్రేషన్ కార్యక్రమం సచివాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ప్రపంచ వ్యాప్తంగా సముద్ర నాచులలో ఎన్ని రకాలు ఉన్నాయి వాటి పెంపకం విధానం, ఉపయోగాలుపై అవగాహన కల్పించారు. అలాగే సముద్ర నాచు పెంపకం వలన మత్స్యకారుల జీవన విధానాలలో మార్పు వారి ఆర్థిక స్థితిగతులలో అభివృద్ధి సాధించవచ్చు న్నారు. ఎకోవేవ్ ఓషనిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాధవి మాట్లాడుతూ ఏటి మొగ దగ్గర సముద్ర నాచు ఎలా పెంచాలో మత్స్యకారులకు డెమోన్స్టేషన్ చేసి చూపారు. మత్స్య శాఖ అభివృద్ధి అధికారి రవీంద్ర మాట్లాడుతూ సముద్ర నాచు పెంపకంపై ఆసక్తి ఉన్న మత్స్యకారులను గుర్తించి ప్రోత్సహించి మహిళలను కూడా ఎంపిక చేయాలని చిన్నగంజాం ఏపీ ఎం సుబ్బారావుకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి కె శ్రీనివాస నాయక్, జిల్లా మత్స్యశాఖ ఉపసంచాలకులు పి గాలి దేముడు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు బి కృష్ణ కిషోర్, మత్స్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ అనుపమ చిన్నగంజాం ఏ పి ఎమ్ సుబ్బారావు, మత్స్యకారులు పాల్గొన్నారు.

నానో యూరియా వాడకంతో దిగుబడి తగ్గదు

విశాలాంధ్ర - సంతమాగులూరు : నానో యూరియా ఎరువులు వాడకం వల్ల పంట దిగుబడులు తగ్గవని సంతమాగులూరు వ్యవసాయ అధికారి షేక్.సైదా రైతులకు సూచించారు. మంగళవారం పాతమాగు లూరు, సంతమాగులూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రతి రైతు కూడా భూసార పరీక్షల ఆధారంగా రసాయన ఎరువులు వాడకం చేసుకోవాలని, యూరియా అధికంగా వాడకూడదని చెప్పారు. అలాగే పొగాకు వేయ రాదని, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాల న్నారు. అదేవిధంగా పొలంలో సాగు చేసిన పంటలకు ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

బంగారు కుటుంబాల అభివృద్ధికి దోహదపడాలి

విశాలాంధ్ర - పర్చూరు : బంగారు కుటుంబాల అభివృద్ధికి మార్గదర్శకులు తోడ్పడుతారని ఇన్చార్జి ఎంపీడీవో వెంకటస్వామి తెలిపారు. మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రం సమావేశం హాల్లో గ్రామ కార్యదర్శిలకు, సచివాలయ సిబ్బందికి పీ4పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జి ఎస్ డబ్ల్యు ఎస్ సిబ్బంది బంగారు కుటుంబాలకు మార్గదర్శకులకు మధ్య వారిధిగా ఉండి బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించి అవి పరిష్కారం అయ్యేటట్లు చూడాలని తెలిపారు. పి ఫోర్ యాప్ విధివిధానాలపై శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధన మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ శ్రీమన్నారాయణ, ఇన్ ప్రొఫెషనల్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కే సత్యనారాయణ , జివిఎస్డబ్ల్యుఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అశోక్ కుమార్‌ను కలిసిన బల్లికురవ వైసీపీ నేతలు

విశాలాంధ్ర - బల్లికురవ : అద్దంకి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా నూతనంగా నియమితులైన డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్‌ను బల్లికురవ మండల వైసీపీ నేతలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ పార్టీ మండల కన్వీనర్ దేవినేని కృష్ణబాబు ఆధ్వర్యంలో 300 మంది నాయకులు, కార్యకర్తలు 30 ప్రత్యేక వాహనాల్లో సంతమాగులూరు మండలం పుట్టావారి పాలెం మీదుగా పిడుగురాళ్లలోని అశోక్ కుమార్ నివాసానికి తరలివెళ్లారు. అశోక్ కుమార్‌ను కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. బల్లికురవ మండలంలో వైసీపీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. వైసీపీ యువనేత మక్కెన రవిబాబు, మండల నాయకులు ఆరుమళ్ల సతీష్, గన్నమనేని వెంకటకృష్ణారావు, పత్తిపాటి అక్కులు, విప్పల అయ్యప్పరెడ్డి, జె.సుబ్బారెడ్డి, గుంజి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర-జె.పంగులూరు : మండలంలోని ముప్పవరం గ్రామంలో గల రెండు రేషన్ దుకాణాలకు చెందిన కార్డుదారులకు మంగళవారం కూటమి ప్రభుత్వం క్రొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రైస్ కార్డులను కార్డుదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ సొసైటీ ప్రెసిడెంట్ అల్లంనేని స్వామి, అద్దంకి నియోజక వర్గ వాణిజ్య విభాగం టీడీపీ అధ్యక్షులు గరిమిడి జగన్ మోహన్ రావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియ దాసు, డీలర్ ఉదయగిరిశంకర్, రొతూ వీరాం జనేయులు, స్వామియేలూ, దేవిడ్, వి ఆర్ ఓ సుబ్బా రావు, వెల్ఫేర్ అసిస్టెంట్ రమ్య పాల్గొన్నారు.

బూత్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-చీరాలటౌన్ : చీరాల తహశీ ల్దార్ కార్యాల యంలో చీరాల ఆర్డీవో టి.చంద్ర శేఖర్ నాయుడు ఆధ్వర్యంలో రాజకీయ పార్టీ నాయకులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్ని కల్లో కొత్త ఓటర్ల చేర్పులు చేయాలని,చనిపోయిన ఓటర్ల తొలగింపు చేపట్టాలని, పోలింగ్ బూతులు పెంచే విషయంపై అభిప్రాయాలు తెలపాలని, బూత్ లెవెల్ ఆఫీసర్స్ లేనిచోట్ల నియమించాలని అన్నారు. రాజకీయ పార్టీలు బూత్ ఏజెంట్లని వెంటనే ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఎన్నికలు జరిగే నాటికి అందరూ సిద్ధం కావాలని సూచించారు. పోలింగ్ బూత్‌లు అదనంగా ఏర్పాటు చేసే విషయమై రాజకీయ పార్టీలు అభిప్రాయాలు తెలపాలని కోరారు. ఈ సమా వేశంలో చీరాల తహశీల్దార్ కె గోపి కృష్ణ, వేటపాలెం తహశీల్దార్ గీతావాణి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నుండి కీర్తి ప్రసాద్, జనసేన పార్టీ నుండి గూడూరు శివరాం ప్రసాద్, సిపిఎం పార్టీ నుండి వసంతరావు, బీవీపీ పార్టీ నుండి భగత్ సింగ్, భాజపా నుండి మేడికొండ భరణి రావు, వైఎస్సార్ సీపీ నుండి గోశాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన భూములు వారికే కేటాయించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : గిరిజనులకు కేటాయించిన భూములను వారికే జీవనోపాధి కోసం కేటాయించాలని ఆటోనగర్ నిర్వాసితుల కమిటీ సభ్యులు అన్నారు. మండలం లోని ఈపురుపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న ఆటోనగర్ లో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరుకల సామాజిక వర్గం వారి అభ్యున్నతి కోసం బ్రిటీష్ పరిపాలన కాలంలో సాల్వేషన్ ఆర్మీ భూములు కేటాయించిందన్నారు. ఆ భూములను సాగు చేసుకుంటూ ఎరుకల సామాజిక వర్గం వారు జీవనోపాధి పొందుతున్నారన్నారు. కానీ 2009 వ సంవత్సరంలో ఆ భూములను ప్రభుత్వ అధికారుల తప్పిదం వలన ఏపీఐఐసీ ఆటోనగర్‌కు కేటాయించారని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గిరిజనుల భూమి గిరిజనేతరులకు కేటాయించరాదన్నారు. మన రాష్ట్రం లోనే ఉభయ గోదావరి జిల్లాల్లో, అరకు, పార్వతీపురం ప్రాంతాలలో గిరిజనుల భూమి గిరిజనేతరులు ఆక్రమించిన సందర్భంలో వారి నుండి స్వాధీనం చేసుకుని గిరిజనులకు అప్పగించారని గుర్తు చేశారు. ఈ భూముల విషయమై కోర్టులలో కేసు విచారణలో ఉన్నదని, సమస్యను పరిష్కరించేందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ విచారణ కమిటీ నియమించారని తెలిపారు. పరిస్థితి ఇలా ఉంటే కొందరు ఆటోనగర్‌లో నిర్మాణాలు చేపట్టారని, దీనిని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిష్పాక్షిక విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోగిరి రామారావు, చినబోతుల హరిబాబు, కర్రెద్దుల సురేష్, పాకాల రాజేష్, మోట రామారావు, రాగాల చంద్రబాబు, పృధ్వీరాజ్, సురేష్, ప్రసాదరావు, మధు, తదితరులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం ఎంపీడీవోగా శేఖర్

విశాలాంధ్ర-పిట్టలవానిపాలెం : పిట్టలవానిపాలెం ఎంపీడీవోగా సిహెచ్ శేఖర్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.ఈయన వేమూరు ఈఓపీఆర్డీగా పని చేస్తూ పదోన్నతి పై ఎంపీడీవోగా పిట్టలవానిపాలెం మండలంకు వచ్చారు.ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో సీహెచ్ శేఖర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పలువురు కలిసి అభినందనలు తెలిపారు.

రెవెన్యూ క్రీడలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-చీరాల రూరల్ : రెవెన్యూ అసోసియేషన్, బాపట్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాపట్లలో అక్టోబర్ 10,11 తేదీలలో నిర్వహించే జిల్లా స్థాయి రెవిన్యూ ఉద్యోగుల క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలు తదితర కార్యక్రమాలలో రెవిన్యూ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని ఏ.పీ. రెవెన్యూ అసోసియేషన్ చీరాల డివిజన్ అధ్యక్షులు కె గోపీకృష్ణ కోరారు. చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి టి చంద్రశేఖర్ నాయుడుతో క్రీడల బ్రోచర్ ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రెవిన్యూ ఉద్యోగులందరూ రెండు రోజులు ఆనందంగా క్రీడలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. క్రీడోత్సవములకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ క్రీడలలో రెవిన్యూ ఉద్యోగులు అందరూ హోదాతో సంబంధం లేకుండా పాల్గొనే విధంగా డివిజన్ కమిటీ నాయకులు బాధ్యతగా కృషి చేయాలన్నారు. చీరాల డివిజన్ క్రీడల్లో ఛాంపియన్ షిప్ గెలిచి రావాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ డివిజన్ కమిటీ నాయకులు ఆర్డీఓను ఘనంగా సత్కరించారు. డివిజన్ కార్యదర్శి పీకా సురేష్ మాట్లా డుతూ మండలాల వారీగా క్రీడలలో పాల్గొనే వారి జాబితాలను సిద్ధం చేసే బాధ్యత తహశీల్దార్లు తీసుకొని డివిజన్ కమిటీకి అందచేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ సురేష్ బాబు, జిల్లా క్రీడల కార్యదర్శి డి. అర్జున్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం సత్యనారా యణ, డివిజన్ కోశాధికారి వి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు పి ఆదినారాయణ, తేజ, రమేష్, నారాయణమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

బయో రీసెర్చ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ గ్రామంలో జొన్నల గడ్డ చిన్నఆదియ ఏర్పాటు చేసిన బయో రీసెర్చ్ సెంటర్ మంగళవారం సొసైటీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. అడిషనల్ డిపిఎం మోహన్ సొసైటీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య మాట్లాడుతూ వెనకటి కాలంలో సజ్జ రాగులు జొన్నలు వంటి ప్రోటీన్స్ ఆహార పదార్థాలు తినటం వలన ఉక్కు మనిషి లాగా ఇప్పటికీ నా వయసు 65 సంవత్సరాలు ఉండగా ఆరోగ్యంగా ఉంటున్నానని తెలిపారు. ఇప్పుడున్న ఆహార పదార్థాలు కెమికల్ వాడటం వలన 40 సంవత్సరాల లోపు మోకాళ్ళ నొప్పులు అనారోగ్యానికి పాలవుతున్నారని అలాగే పంటలు పండి స్తున్న రైతులు ఎక్కువగా బయోమందులు పకృతి వ్యవసాయం మలుచుకోవాలని పిలుపునిచ్చారు. గొట్టిపాటి లక్ష్మయ్య మాట్లాడుతూ రెండు రోజుల క్రితం సీఎం నారా చంద్రబాబు నాయుడు యూరియా వంటి రసాయన ఎరువుల స్థానంలో ఘనజీవామృతం ద్రవ జీవామృతం వంటి వినియోగించి వ్యవసాయ పెట్టుబడులు తగ్గించుకోవాలన్నారు. డిపిఎం మోహన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహి ంచే రైతులకు అవసరమైన ఇన్పుట్స్ రైతుకు చేరువ చేసేందుకు ఉత్సాహవంతమైన రైతును గుర్తించి వారికి బయో రీసోర్స్ సెంటర్ నిర్వహణపై శిక్షణ ఇచ్చి వారిచే బయో రీసర్చ్ సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి మేనేజర్ శ్రీనివాసరావు ప్రకృతి వ్యవసాయ విభాగం మాస్టర్ ట్రైనర్ ఈ శిరీష రైతులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : సమాజ సేవలో రెడ్ క్రాస్ చేస్తున్న కృషి మరువలేనిదని, రక్త దానం ప్రాణ దానంతో సమానమని, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయడం ద్వారా మరింత సేవలకు అవకాశం ఉంటుందని బిజెపి సేవా పక్వాడ చీరాల ఇంచార్జి డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. పిఎం నరేంద్ర మోదీ 75వ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ, రెడ్ క్రాస్, చీరాల బ్రాంచ్ సంయుక్తంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి బాపట్ల పార్లమెంట్ కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్ మాట్లా డుతూ సకాలంలో రక్తం లభించక ప్రాణాలు కోల్పోతున్నారని, రెడ్ క్రాస్ ద్వారా రక్తదాన కార్యక్రమాలు నిరంతరం చేయడం ద్వారా సమాజానికి మేలు చేకూరుతుందని అన్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్ బి.శశికిరణ్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ రక్త దాతలకు ప్రభుత్వ ఉద్యోగాలలో గ్రేస్ మార్కులు ఇవ్వడంతో పాటు వీసా మంజూరులో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో డా వీర రాఘ వయ్య ఆధ్వర్యం లోని రేపల్లె రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డా తాడివలస కుమార్, తేజస్వి, ఎస్ పవన్ కుమార్, ద్రోవగుంట అబ్దుల్, ఏ పూర్ణ చంద్రరావు, జివిపి ప్రసాద్, బివి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి అమ్మవారి అలంకరణ

విశాలాంధ్ర-యద్దనపూడి : దసర శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. రెండవ రోజున అమ్మవారిని గాయత్రి దేవి అలంకరణలో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచే అభిషేకాలు, ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. మండలంలోని అన్ని దేవాలయాలల్లో అమ్మవారు ప్రత్యేక పూజలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వంకాయలపాటి సుబ్బారావు, సాంబయ్య, శంకర్, శివయ్య, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు మండలంలో భక్తులు కన్నుల పండుగగా నిర్వహిస్తు న్నారు. గ్రామా లలోని శివాలయాలలో చలువ పందిళ్ళు వేసి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. గుల్లపల్లి గంగాంబికా సమేత ఆనంద్ ఈశ్వర స్వామి దేవస్థానం లోనూ, స్థానిక బాలకోటేశ్వర స్వామి దేవ స్థానం, ఆర్యవైశ్య సత్రం లోనూ అమ్మవారి ప్రతిమలను ఏర్పాటు చేసి అమ్మవారి రూపాలను రోజుకో విధంగా అలంకరిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సంతమాగు లూరు : సంతమాగులూరు మండలంలోని పలు ఆలయాల్లో దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరుగు తున్నాయి. రెండో రోజు మంగళవారం గాయిత్రి దేవి అలంకరణలో అమ్మవార్లు భక్తులకు దర్శన మిచ్చారు. ఏల్చూరులో పురోహితులు సత్యవం ప్రసాద్, వెంకటేశ్వరరావు, శరత్ బాబు, కిరణ్ ఆధ్వర్యంలో దేవతామూరులకు విశేష పూజలు, అర్చనలు, అలంకరణలు చేశారు. బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

కలెక్టర్‌ని కలసిన

రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఇటీవల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వినోద్ కుమార్‌ను మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు, రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబ శివరావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాన్ని అందించారు. అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, సెక్రటరీషేక్ మోహినుద్దీన్, రాష్ట్ర కమిటి గౌరవ సలహా దారులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

కొల్లాటి సుబ్బారావు మృతికి సంతాపం

విశాలాంధ్ర-నిజాంపట్నం : నిజాంపట్నం గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి మంచి పేరు గాంచిన వ్యక్తి కొల్లాటి సుబ్బారావు (80) అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతూ సోమ వారం ఉదయం మృతి చెందారు.విషయం తెలుసు కున్న కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాన్ని మురళీధరరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, నిజాంపట్నం మండల టీడీపీ అధ్యక్షుడు దండుప్రోలు వెంకటేశ్వరరావు (డీవీఆర్)లు కలిసి మంగళవారం నిజాంపట్నంలో కొల్లాటి సుబ్బారావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ఉగ్ర చర్చ

విశాలాంధ్ర-కనిగిరి : ప్రభుత్వ ఆసుపత్రుల్లో అభివృద్ధి, వైద్య సౌకర్యాలపై అసెంబ్లీలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కీలకంగా గళ మెత్తారు. కనిగిరిలో వంద పడకల ఆసుపత్రిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి, అవసరమైన నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫ్లోరైడ్ కారణంగా కనిగిరిలో ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇటీవలే 70 మంది ఫ్లోరైడ్ బాధితులు మృతి చెందినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం డయాలసిస్ కేంద్రంలో రోజూ 130 మందికి చికిత్స జరుగుతోందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వందపడకల ఆసుపత్రిని యాభై పడకలకు తగ్గించారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మళ్లీ అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని చెప్పారు. ఇటీవల దాతల సహకారంతో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్, డెలివరీ రూమ్‌లు ఏర్పాటు చేయగా మూడు నెలల్లో 198 డెలివరీలు నిర్వహించామని వెల్లడించారు. రూపాయి ఖర్చు లేకుండా చేసిన ఈ ప్రసవాలు పేదప్రజలకు పెద్ద ఊరటగా నిలిచా యని ప్రైవేట్ ఆసుపత్రుల్లో అయితే ఒక్క ఆపరేషన్‌కి రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఖర్చవుతుందని తెలిపారు. హెల్త్ మినిస్టర్ సహకారంతో "కంగారు మదర్ కేర్" విధానాన్ని రాష్ట్రంలోనే తొలిసారిగా కనిగిరిలో ప్రవేశపెట్టారని దాతల సహకారంతో రూ.60 లక్షల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఆసుపత్రి లో జనరల్ మెడిసిన్ డాక్టర్, సర్జన్, అనస్థీషియా డాక్టర్లు అందుబాటులో లేకపోవడం సమస్యగా మారిందన్నారు. పిహెచ్సీ లలో మెడికల్ ఆఫీసర్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే డాక్టర్లను, సిబ్బందిని నియమించి వెనుకబడిన ప్రాంతమైన కనిగిరిపై ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఎమ్మెల్యే ప్రభుత్వానికి తెలియజేశారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకు రుణాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల నుండి రుణాలు ఇవ్వడం జరుగుతుందని వెలుగు ఏపీఎం ఎం హనుమంతరావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో ఉద్యమ పత్రంపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో షేక్ అబ్దుల్ రహీం అధ్యక్షతన జరిగింది. పరిశ్రమల శాఖ ప్రోత్సాహక అధికారులు సరస్వతి, ధన లక్ష్మమ్మ, ఏపీ టీఎస్ లక్ష్మీ దుర్గలు మాట్లాడుతూ మహిళలకు వెలుగు ద్వారా విభాగం గురించి అవగాహన కల్పించారు. రుణాలు పొందాలంటే బ్యాంక్ ఏకౌంటు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, అవసరమని తెలిపారు. బ్యాంక్ అధికారులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో ఎరువుల దుకాణంలో సీఐ శ్రీకాంత్ ఎస్సై షేక్.రజియా సుల్తానా తనిఖీలు నిర్వహించారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేసినట్లు సీఐ శ్రీకాంత్ తెలిపారు. దుకాణాల డీలర్స్ దగ్గర ఉన్న లైసెన్సులు, ఇన్ వాయిస్, భౌతిక నిల్వలు, స్టాక్ రిజిస్టర్, డిబిటి మిషన్ లోని స్టాకును పరిశీలించినట్లు ఆయన తెలియజేశారు. ఈ మేరకు సరైన పత్రాలు లేకుండా అధికంగా ఎరువుమందులు స్టాక్ ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని దుకాణాల యజమానులను హెచ్చరించారు.

డిజిటల్ & ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం సాయి నగర్‌లో మంగళవారం డిజిటల్ మరియు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ దర్శి నియోజకవర్గ కన్వీనర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృషి విజ్ఞాన కేంద్రం హెూమ్ సైన్స్ శాస్త్రవేత్త డాక్టర్ మానస పాల్గొన్నారు. మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత అంటే వ్యక్తులు తమ ఆర్థిక నిర్ణయాలను సమర్థవంతంగా తీసుకొని ఆర్థిక సంక్షేమాన్ని సాధించేందుకు ఎంతో అవసరమైన ఆర్థిక అవగాహన పరిజ్ఞానం పుణ్యాలు ప్రవర్తన వైఖరి పొందటమే ఆర్థిక అక్షరాస్యత పై ప్రతి ఒక్క వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని సైబర్ మోసాలు. ఆర్థిక మోసాలు నుండి సరియైన సమాచారాన్ని తెలుసుకోవాలి అని ప్రభుత్వ పథకాలు రుణాలు బీమా వంటి అవకాశాలను ఉపయోగించుకోవాలని అలాగే డిజిటల్ లావాదేవీలు ఎలా చేయాలో తెలుసుకోవడం బ్యాంకింగ్ సేవలు పొదుపు పథకాలు ఇన్‌వెస్ట్‌మెంట్ వంటి అంశాల్లో ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని ఆమె అన్నారు. సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయో తెలియని వ్యక్తులు మీ మొబైల్ లో ఓటిపి వస్తుంది చివరి 4 అంకెలు చెప్పమని మీకు ఫోన్ ద్వారా ఫోన్లు చేసినట్లయితే అవి మీరు అస్సలు చెప్పొద్దు ఇలాగా మీ అకౌంట్లో ఉన్న నగదును వారు మోసం చేస్తారు. అటువంటి వారిని నమ్మొద్దు అని ఆర్థికంగా సామాజికంగా అందరూ ఎదగాలని ఆర్థిక పరిజ్ఞానం, ఆర్థిక ప్రవర్తన, ఆర్థిక వైఖరిపై అందరూ ముందుండాలని కంప్యూటర్ మొబైల్ ఇంటర్నెట్ వంటి డిజిటల్ పరికరాలు వినియోగాన్ని ఆన్‌లైన్ సేవలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆర్పీలు గ్రామ పెద్దలు గ్రామస్తులు మొత్తం 60 మందికి పైగా పాల్గొన్నారు.

ఏబీసీడీ వర్గీకరణపై హర్షం వ్యక్తం

విశాలాంధ్ర-దర్శి : మాదిగల చిరకాలకోరిక అయిన ఏబీసీడీ వర్గీకరణను ఏపీ అసెంబ్లీలో కూటమి ప్రభుత్వంఆమోదించడాన్ని ఎమ్మార్పీఎస్ దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి యోగేశ్వరావు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాల మన్యశ్రీ కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉమ్మడి రాష్ట్రంలో ఏపీ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఇచ్చినహామీలను అమలపరిచే విధంగా చర్యలు తీసుకున్నందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాదిగలో హర్షం వ్యక్తం చేయటం జరిగింది. వివిధ దళిత సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ దర్శి నియోజకవర్గ నాయకులు కంభంపాటి జోసఫ్మాదిగ గర్నెపూడి ప్రేమ్ కుమార్, రాచపూడి మోషే, ఉప్పల. సురేష్, మాదిగ ఎమ్మార్పీఎస్ దర్శి టౌన్‌అధ్యక్షులు, పుప్పాల అనంత్మాదిగ గట్టుపల్లి ప్రసాద్, మాది ఉద్యోగ సంఘం నాయకులు వరికుంట్ల విజయ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా పీ4 శిక్షణా తరగతులు

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరం నందు బిఫోర్ శిక్షణా తరగతులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీస్ నల్లూరి వెంకటేశ్వరరావు,చిన్న స్వామి వ్యవహరించారు. సచివాలయ సిబ్బంది క్లస్టర్‌లో నిరుపేదలను గుర్తించి వారిని బంగారు కుటుంబాల్లో చేర్చి మార్గదర్శకాలు అనుసంధారించాలని సూచించారు. ఆర్థికంగా, స్కల్ పరంగా సహాయం అందించి ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పి4 లో పది సూత్రాల్లో జీరో పావర్టీ ప్రథమంగా ఉందని, మెరుగైన జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ చేయమని,స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రకారం ప్రభుత్వ ముందుకు పోతుందన్నారు. డిఎల్‌పిఓ ఆర్.పద్మావతి, డి.ఎల్.డి.ఓ, మరియు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్పీ హర్షవర్ధన్ రాజును కలిసిన విజయ్ కుమార్, మలగా రమేష్

విశాలాంధ్ర - ఒంగోలు : ఇటీవల ప్రకాశం జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు చేపట్టిన వి. హర్షవర్ధన్ రాజును ఏపి మాల కార్పొరేషన్ ఛైర్మన్ డా. పెదపూడి విజయ్ కుమార్, ఒంగోలు జనసేన కార్పొరేటర్ మలగా రమేష్లు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎస్పీతో ఇరువురు పలు విషయాలు మాట్లాడారు.

ఫీజు బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

విశాలాంధ్ర-దొనకొండ: ఈనెల 22వ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేటు డిగ్రీ కళాశాల సంఘం పిలుపు మేరకు స్థానిక శ్రీగౌతమి డిగ్రీ కళాశాల ఛైర్మన్ కనుమర్ల గుండారెడ్డి స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించారు. గుండారెడ్డి ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ నాని అధ్యాపకులతో కలిసి బంద్ కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఫీజుల బకాయిలు ఆలస్యంతో డిగ్రీ కళాశాలల్లో మౌలిక వసతులను నిర్వహించలేక తీవ్ర సంక్షోభానికి గురువుతున్నామని, ఈ గడ్డు పరిస్థితిని గమనించి ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయాలని ప్రిన్సిపల్ నాని కోరారు. అధ్యాపకులు వి.దేవదానం, డి.వెంకటేశ్వరరెడ్డి, డి.విక్టోరియా తదితరులున్నారు.

ఎంపీడీఓగా అజిత బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-తాళ్లూరు: తాళ్లూరు ఎంపీడీఓగా పి అజిత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. చీమకుర్తి డిప్యూటీ ఎంపీడీ ఓగా పనిచేస్తున్న అజిత పదోన్నతిపై తాళ్లూరు వచ్చారు. గ్రామాలలో ప్రజా ప్రతినిథుల సమన్వయంతో పారిశుభ్యం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తెలిపారు. ఎవైనా సమస్యలు ఉంటే తనకు నేరుగా కలువవచ్చని చెప్పారు.

పొగాకు, క్యాన్సర్ కారకాలపై అవగాహన

విశాలాంధ్ర-తాళ్లూరు: పొగాకు, క్యాన్సర్ కారకాలపై అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయాధికారి ప్రసాదరావు అధ్యక్షతన నిర్వహించారు. పొగాకు , గుట్కా ఇతర నిషేదిత పదార్థాలు క్యాన్సర్‌కు కారకాలు అవుతాయని బర్లీ పొగాకు కూడా పంట సాగుచేయటం నిషేదించాలని వక్తలు అన్నారు. క్యాన్సర్‌కు కారణాలను వైద్యుడు డాక్టర్ రాజేష్ యాదవ్ వివరించారు. జీవో740 ప్రకారం పొగనారు పెంచటం నిషేదమని అటువంటి నర్సీలు ఉంటే తక్షణం తొలగించాని కోరారు. తహసీల్దార్ బివి రమణారావు, ఎ ఎస్సై భాస్కర్, హెల్త్ సూపర్ వైజర్ రవి కుమార్, విఏఏలు సాయి బార్గవి, రైతులు పాల్గొన్నారు.

బసినేపల్లిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని బసినేపల్లి, జెన్నివారిపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి షేక్ అబ్దుల్ రఫీక్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రబీ సీజన్లో నల్ల బర్లీ పొగాకు సాగును నిషేధించడమైందని, వైట్ బర్లీ పొగాకు సాగు చేయు రైతులు తప్పనిసరిగా కంపెనీ నుండి బైబ్యాక్ అగ్రిమెంట్ తీసుకున్న వారు మాత్రమే పంట సాగు చేయాలని తెలిపారు. నానో యూరియా వాడటం వల్ల రైతులకు అనేక ఉపయోగాలున్నాయన్నారు. ఒక అర లీటర్ నానో యూరియా బాటిల్‌లో బస్తా యూరియాలో ఉండే పోషకాలన్నీ ఉంటాయని, నానో యూరియాను పురుగుమందులతో కలిపి పిచికారి చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఎన్ ఆది గణేష్, రైతు సేవా కేంద్ర సిబ్బంది మహబూబ్ సుభాని, రైతులు పాల్గొన్నారు.

శిశువును బకెట్‌లో వదిలి వెళ్లిన తల్లి

విశాలాంధ్ర - గిద్దలూరు : అప్పుడే పుట్టిన మగ బిడ్డను ఆసుపత్రి ప్రాంతంలో బకెట్లో వదిలిపెట్టి వెళ్లిన సంఘటన వెలుగు చూసింది. మంగళవారం అర్ధరాత్రి పురిటి నొప్పులతో గిద్దలూరు లోని ఒక ప్రైవేటు వైద్యశాలకు వచ్చింది. ప్రైవైట్ వైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ప్రసవించిన మగ బిడ్డను బకెట్లో ఉంచి తను వెళ్ళిపోయింది. ఒంటిగంట తరువాత చిన్న శిశువు ఏడుపు వినిపించడంతో వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులు పోలీసులకు సమాచారం అందించారు. సీఐ సురేష్ తన సిబ్బందితో వచ్చి ఏడుస్తున్న శిశువును చిన్నపిల్లల వైద్యశాలకు తరలించి వైద్యం అందిస్తున్నారు. సీఐ సురేష్ మాట్లాడుతూ శిశువు వైద్యం అందడంతో బాగానే ఉన్నాడని సీసీ ఫుటేజ్‌లు పరిశీలించి ఎవరు ఆ పని చేసింది గుర్తిస్తామని తెలిపారు.

27న రెండో ప్రమాద సూచిక

- అధికారులు సిద్ధంగా ఉండాలి
- కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : ఈనెల 27న కృష్ణ నది రెండవ ప్రమాదక సూచిక దాటే అవకాశం ఉందని అధికారులు అందరు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రేపల్లె డివిజన్ అధికారులతో కృష్ణా నదికి వరద స్థాయి పెరుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. వరదల పై ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు గ్రామ స్థాయి లో ప్రజల అవగాహన కల్పించాలన్నారు. లోతట్టు ప్రాంతా లలో ఉన్న గ్రామస్తులను ప్రత్యేక ంగా ఏర్పాటు చేసే శిబిరాలకు తరలించేందుకు అన్నిచర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశిం చారు. బుధవారం రీ హెబిటేషన్లు గ్రామాలలో కలెక్టర్ పర్యటిం చడం జరుగుతుందని కలెక్టర్ వెంట సంబ ంధిత శాఖల జిల్లా మండల గ్రామ జిల్లా స్థాయి అధికారులు ఉండాలని ఆదేశించారు వరదల్లో ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకుని ఉండాలన్నారు కరకట్ట డామేజ్ ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి తాత్కాలిక ఏర్పాటు చేయాలని సంబంధ అధికారులు ఆదేశించారు. వరద ఉద్రిక్తత పెరిగినప్పుడు అధికారులు నిర్లక్ష్యం చూపరాదు అని స్పష్టం చేశారు. తీర ప్రాంత ప్రజలకు ఒక నెల ముందే నిత్యావసరాలు అందించేందుకు పౌరసరఫరాల శాఖ చర్యలు చేపట్టాలని సూచించారు. బాపట్ల కలెక్టర్ కార్యాలయం 917 7530308, కొల్లూరు 7794894 544, భట్టిప్రోలు 8179886300, రేపల్లె 9505322959, రెవెన్యూ డివిజన్ 08648-293795, కంట్రోల్ రూం నెంబర్లు అందుబాటులో ఉంచారు.

అందుబాటులో యూరియా... : కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో యూరియా 171.600 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని అవసరమైన రైతులు తీసుకోవచ్చునని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళ వారం బాపట్ల జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్ కెలు పీఏసీ ఎస్ కేంద్రాల 17 ద్వారా 289.205 మెట్రిక్ టన్నుల యూరియాను 23 85 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 171.600 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

చీరాలలో రైల్వే ఫ్లైఓవర్ అవసరం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చీరాలటౌన్ :చీరాల పట్టణం లో రైల్వే ఫ్లైఓవర్ అత్యవసరమని అసెం బ్లీలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య తెలిపారు. శాసన సభ సమావేశాల్లో ఎమ్మెల్యే కొండయ్య మాట్లా డుతూ ప్రతిరోజూ పట్టణంలో అనేక పనుల కోసం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు చీరా లకు వస్తున్నారని, రైల్వే గేట్ వద్ద ఎక్కువసేపు ఆగిపోవడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చీరాల ప్రజలకు రాకపోకల సౌకర్యం కల్పించే దుకు తక్షణమే రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి మంజూరు చేయాలని ప్రభుత్వం ను ఎమ్మెల్యే మాలకొండయ్య విజ్ఞప్తి చేశారు.

రైతులకు యూరియా అందేలా చర్యలు

విశాలాంధ్ర -నిజాంపట్నం : మండలం లోని రైతులందరికీ యూరియా అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు అన్నారు.మంగళవారం మండలంలోని అడవులదీవి డీసీఎంఎస్, నిజాంపట్నం పీఏసీఎస్ లలో నిర్వహించిన యూరియా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు యూరియా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత అనేది లేదన్నారు.ఈ నేపథ్యంలో రైతుల అవసరం మేరకు అడవులదీవి డీసీఎంఎస్, నిజాంపట్నం, కూచినపూడి పీఏసీఎస్ లు, అలాగే రైతు సేవా కేంద్రాలకు యూరియా పలు దఫాలుగా వస్తుందని చెప్పారు.యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మండలంలో ఇప్పటి వరకు మొత్తం 512 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.అడవులదీవి డీసీఎంఎస్ లో యూరియా పంపిణీ సజావుగా జరిగేలా అడవులదీవి ఎస్ఐ బత్తుల బాబూరావు బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

స్వచ్ఛ్ భారత్‌లో తొలి స్థానమే టార్గెట్

విశాలాంధ్ర - బాపట్ల : స్వచ్ఛ్ భారత్‌లో బాపట్ల జిల్లా తొలి స్థానంలో నిలపటలమే లక్ష్యంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు దృష్టి పెట్టి పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్వచ్ఛ్ భారత్, స్వచ్ఛత హి, ఈకెవైసి,తల్లికి వందనం, మన మిత్ర, సచివాలయ సేవలు, డోర్ టు డోర్ చెత్త సేకరణ వంటి అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్ డి ఓలు, మున్సిపల్ కమిషనర్లు,ఎంపిడిఓ ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశము నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో స్వచ్ఛత హి సేవ పై ప్రతి రోజు కలెక్టర్ జిల్లాలో పర్యటించడం జరుగుతుందని, జిల్లాలో ఉన్న బాపట్ల, చీరాల, రేపల్లె, అద్దంకి 4 మున్సిపాలిటీలకు అవార్డులు సాధించేలా మున్సిపల్ కమిషనర్లు పనిచేయాలని ఆదేశించారు.స్వచ్ఛత స్కూల్,స్వచ్ఛత కళాశాల లు,స్వచ్ఛత అంగన్వాడీ కేంద్రాలు, స్వచ్ఛత ఆసుపత్రులు, స్వచ్ఛత ఆర్టీసీ బస్టాండ్లు, స్వచ్ఛత రైతు బజారులు, స్వచ్ఛత వసతి గృహాలు,స్వచ్ఛత పరిశ్రమలు తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి కార్యక్రమాలకు సంబంధించి షెడ్యూల్ తయ్యారు చేయాలని డి ఓ్ఓను ఆదేశించారు. మనమిత్ర 139600 పెండింగ్లో ఉన్నాయని జిల్లాలో రోజు 10,000 క్లియరెన్స్ చేయాలన్నారు. సచివాలయ సేవలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, జిల్లాలో ఇంటింటి నుండి చెత్త సేకరణ వంద శాతం జరగాలని, ఇంటింటా సర్వే అంశాల వారిగా యాప్‌లో అప్లోడ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కువ ప్రజలు ఉండే ప్రాంతాల పరిశుభ్రంగా ఉండేలా చేయాలన్నారు. ఈనెల 25 న జిల్లాలో ఎక్ దిన్ ఎక్ గంట ఎక్ సాత్ సేవా కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఓడిఎఫ్ సంబంధించి 52 శాతం పూర్తైందని ఇంకా దీనిపై ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ వారం రోజుల్లో జిల్లాలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పరిశుభ్రత కార్యక్రమాలు చేయాలన్నారు. జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ నుంచి డి పి ఓ.ప్రభాకర్ రావ్, సిపిఓ. ఏ.ఎస్.రాజు, డి యల్ డి ఓ.విజయలక్ష్మి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశం పరిశుభ్రంగా ఉంచుకోండి

- జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆహ్లాదకర వాతావరణంలో ఒత్తిడికి లోనుకాకుండా విధులు నిర్వహించగలమని ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్, డిసిఆర్బి, ఎస్సీ ఎస్టీ సెల్, కమ్యూనికేషన్, ఇన్ వార్డ్ అవుట్ వార్డ్, పిజిఆర్ఎస్ సెల్, ఐటీ కోర్, ఫింగర్ ప్రింట్ తదితర విభాగాలను మంగళవారం ఎస్పీ తనిఖీ చేశారు. ఒక్కొక్క విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధుల గురించి తెలుసుకుని మెరుగైన పనితీరు కోసం సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కార్యాలయ ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి ఒక్కరు వారి విభాగాలను శుభ్రపరచుకోవాలని ఆదేశించారు. అదే విధంగా కార్యాలయ సిబ్బంది వారివారి విధులలో అందరూ సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి బాల మురళీకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, డిసిఆర్బి సిఐ శ్రీనివాసరావు, పిజిఆర్ ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఆర్.ఐ లు మౌలుద్దీన్, శ్రీకాంత్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ మార్గనిర్దేశంలో, బాపట్ల జిల్లా పోలీసులు ప్రజల భద్రత కోసం సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పౌరుడి భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామని, ముఖ్యంగా మహిళలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వెంటనే స్పందించి వారిని రక్షించడం పోలీసుల ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నామన్నారు. మహిళకు భద్రత కల్పించడంలో చొరవ చూపిన కొల్లూరు పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సైబర్ నేరాలపై బాపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులు కాల్ చేసి మీ మీద కేసులు ఉన్నాయంటే వెంటనే మాకు కాల్ చేయండని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు అన్నారు.సైబర్ మోసాలు రోజు రోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. సైబర్ నేరాలు మోసాలపై ప్రజలు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ మోసాల బారిన పడి ఎంతోమంది డబ్బులు పోగొట్టుకొని నష్టాల బారిన పడుతున్నారని ఆన్‌లైన్ లింక్స్‌ను ఓపెన్ చేయవద్దు అని తగిన విధంగా జాగ్రత్తలు వహించాలన్నారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నాము డబ్బులు మీ అకౌంట్లో జమవుతాయి ఓటిపి చెప్పండి అని కాల్ చేసిన వారికి ఓటీపీలు ఆధార్ కార్డు నెంబర్ చెప్పవద్దు అన్నారు.సైబర్ క్రైమ్ కేటుగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులు కాజేస్తున్నారని ఇన్స్టాగ్రామ్ టెలిగ్రామ్ లలో వచ్చే టాస్క్ లను నమ్మవద్దన్నారు.ఫోన్లలో పేటియం,గూగుల్ పే,ఫోన్ పే వాటిలో వచ్చే కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించవద్దని ఇంటర్నెట్ ను పరిమితికి మించి వాడకూడదన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంక్ వివరాలు అపరిచితులతో పంచుకొనవద్దని ఆన్లైన్ లోన్ యాప్స్ ను నమ్మి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని మీ విలువైన ఆధార్ కార్డు, పాన్ కార్డు లను అపరిచిత వ్యక్తులకి ఇవ్వడం గాని ఆన్లైన్ లో అప్లోడ్ చేయవద్దన్నారు.

మాజీ సైనికుల లీగ్ నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్స్ సర్వీసెస్ లీగ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగిత మాణిక్య రావు తెలిపారు. మంగళవారం జరిగిన వార్షిక సమావేశంలో ఇండియన్ ఎక్స్ సర్వీసెస్ లీగ్ ఢిల్లీ నుంచి జాతీయ అధ్యక్షులు బ్రిగేడియర్ ఇందర్మోహన్ సింగ్, పోలీస్ విభాగం విశ్రాంత అధికారి కోటేశ్వరరావు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు బ్రిగేడియర్ ఇందర్మోహన్ సింగ్ మాట్లాడుతూ సంవత్సర కాల సమయంలో ఆంధ్రప్రదేశ్ ఎక్స్ సర్వీస్ లీగ్ సభ్యులు చేసిన కృషిని ప్రశంసించారు. రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసవరప్రసాద్ అందిస్తున్న సేవలను బట్టి అభినందించారు. మాజీ సైనికులకు నిరంతర సేవలను అందించుటలో కృషి చేస్తున్న రాష్ట్ర లీగ్ కౌన్సిల్ సభ్యులను గత సంవత్సర కాలం సేవలందించి పదవి విరమణ చేసిన కమిటీ సభ్యులను నూతనంగా ఎన్నుకొనబడిన రాష్ట్ర కమిటీ సభ్యులు సత్కరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్, ఉపాధ్యక్షులు హేమన్నారాయణ, ముఖ్య కార్యదర్శి కాగిత మాణిక్యరావు, సంయుక్త కార్యదర్శి షేక్ అఖిల్, కోశాధికారి షేక్ కాలేషా, ఎగ్జిక్యూటివ్ మెంబెర్లుగా గోరికపూడి బాబు రావు, క్షేత్రావతు మంత్రు నాయక్, అబ్దుల్ సలాం, బూదాల యేసయ్య స్వామి బాబు లను సభ్యులు స్వాగతం పలుకుతూ అభినందించారు.